# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 394 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 24-3 -2025 | వెల : .రూ. 5.00





## ఎస్ఎల్‌బీసీలో 31వ రోజుకు
# చేరుకున్న రెస్క్యూ ఆపరేషన్..

- సహాయక చర్యల్లో పురోగతి

**హైదరాబాద్ మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. రెస్క్యూ ఆపరేషన్ ఆదివారం 31వ రోజుకు చేరుకున్నది. టన్నెల్ ఆఫీస్ వద్ద జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉన్నతాధికారులతో టన్నెల్ లోపల చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.లెక్టర్ మాట్లాడుతూ డీ-1, డీ-2 ప్రదేశాల్లో మట్టి తవ్వకాలు, డి-వాటరింగ్‌ను బయటకు పంపే ప్రక్రియ వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రమాద ప్రదేశాన్ని మినహాయించి

-మిగతా 2 లో

# కేసీఆర్ హయాంలోనే
# రైతులకు భరోసా



- ఇప్పుడు రాష్ట్రమంతటా కష్టాలే
- ఏ ఊరికెళ్లినా.. ఏ వాడకెళ్లినా.. గోసపడుతున్నది రైతులే
- రాష్ట్రంలో కాంగ్రెస్‌ను, కేంద్రంలో బీజేపీని మరింత ఎండగట్టాలి
- పార్టీ రజతోత్సవాల తర్వాత తిరుగుబాటుకు సిద్ధమవ్వాలి :
- కరీంనగర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కరీంనగర్ మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** 'కేసీఆర్ ఉన్నప్పుడే రాష్ట్రం బాగుండేదని, రైతులకు భరోసా ఉండేదని, ఇప్పుడు ఏ జిల్లాకెళ్లినా.. ఏ ఊరికెళ్లినా.. ఏ వాడకెళ్లినా.. కదిలించిన ప్రతిరైతూ 'కేసీఆర్ ఉంటేనే మాకు భరోసా' అని అంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కే.తారకరామారావు (కేటీఆర్) అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్‌ను, కేంద్రంలోని బీజేపీని మరింత ఎండగట్టేందుకు సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వీ కన్వెన్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యకర్తలతో ఆదివారం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.

-మిగతా 2 లో



# రాయల్స్‌పై సన్‌రైజర్స్ సూపర్ విక్టరీ

- 286 కొట్టగా..ఉప్పల్ హోరెత్తగా!
- అజేయ సెంచరీతో చెలరేగిన ఇషాన్ కిషన్
- దంచికొట్టిన ట్రావిశ్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్
- ఇషాన్ శతకగర్జన..
- సన్‌రైజర్స్ ఖాతాలో భారీ విజయం

**హైదరాబాద్ మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఐండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత విజయంతో ఆరంభించింది. సొంత మైదానంలో చెలరేగి ఆడిన ఆరెంజ్ ఆర్మీ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను మట్టికరిపించింది. యువకెరటం ఇషాన్

-మిగతా 2 లో



## గాజాలో ఆగని
# మృత్యుఘోష..

- 50వేలు దాటిన మరణాలు
- కాల్పుల విరమణ తర్వాత ఇజ్రాయిల్ బరితెగింపు

**గాజా మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఇజ్రాయిల్-హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 50వేల మంది పాలస్తీనీయన్ల ప్రాణాలు కోల్పోయినట్టు గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 1.13లక్షల మంది గాయపడినట్టు తెలిపింది. అయితే గాజాలో మరణాల సంఖ్య కన్నా..అనధికారికంగా భారీగా

-మిగతా 2 లో



# వాళ్లు బ్రిటిష్‌వాళ్ల కంటే దారుణం

- బీజేపీ ఇచ్చిన హామీలు ఎక్కడ..?
- ఆప్ అధినేత కేజ్రీవాల్

**న్యూఢిల్లీ మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ బీజేపీపై మరోసారి విరుచుకుపడ్డారు. స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్, సంఘ సంస్కర్త అంబేద్కర్ వారసత్వాన్ని కాషాయపార్టీ విస్మరిస్తోందని మండిపడ్డారు. వారి తీరు బ్రిటిష్ వాళ్ల కంటే దారుణంగా ఉందన్నారు. 'ఏక్ షామ్ షహీదోంకే నామ్' పేరుతో ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన కేజ్రీవాల్.. తమ పార్టీ మాత్రం భగత్‌సింగ్,

-మిగతా 2 లో



## డీలిమిటేషన్‌పై నిర్ణయం
# తీసుకోలేదు

- 2026 జనగణన అనంతరమే కమిటీ ఏర్పాటు
- ఆ తర్వాతే విధివిధానాలు రూపొందిస్తాం
- తమిళనాడు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు డీఎంకే కుట్ర
- కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** డీ లిమిటేషన్‌పై కేంద్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెన్నైలో శనివారం జరిగిన డీ

-మిగతా 2 లో



# రాజ్యాంగాన్ని రక్షించుకోకపోతే ముప్పే

- కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు
- 'జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్'లో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్
- జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే..
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి -మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకోకపోతే దేశానికి తీవ్ర ముప్పు ఉంటుందని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్

-మిగతా 2 లో

# మళ్లీ బర్డ్‌ఫ్లూ కలకలం




**హైదరాబాద్ మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణలో మళ్లీ బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. దాదాపు నెల రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ వ్యాధి కోళ్లకు సోకిందన్న సమాచారంతో సరిహద్దులో నిఘా పెట్టి తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంది. తాజాగా నల్గొండ జిల్లాలో కోళ్ల ఫామ్‌లలో కోళ్లకు బర్డ్‌ఫ్లూ పాజిటివ్ నిర్ధారణ కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ శివారులోని చిట్యాల మండలం గుండ్రాంపల్లి కోళ్ల ఫామ్‌లో సుమారు రెండు లక్షల

-మిగతా 2 లో

# డీలిమిటేషన్‌పై నిర్ణయం తీసుకోలేదు

(మొదటి తరువాయి)

లిమిటేషన్ సదస్సుపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 జనగణన తర్వాత పార్లమెంట్‌లో చట్టం చేస్తామనీ, అనంతరమే డీ లిమిటేషన్‌పై కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాటైన కమిటీ రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా పౌర సమాజం అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే విధివిధానాలు రూపొందిస్తామని చెప్పారు. ఇదంతా జరగాలంటే ఏడాది నుంచి రెండేండ్ల సమయం పడుతుందని పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ఇప్పడికిప్పుడే దక్షిణాది రాష్ట్రాలకు ఏదో జరిగిపోతోందని ప్రచారం చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం డీ లిమిటేషన్‌పై ఉన్న చట్టాలు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చినవేనని గుర్తు చేశారు. వారు తెచ్చిన చట్టాలను వారే ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ఆలోచించాలని కోరారు. "తమిళనాడులో కుటుంబ, అవినీతి పాలన నడుస్తోంది. స్టాలిన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. తండ్రీకొడుకులు అక్కడ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. భాషల పేరు మీద దక్షిణాదికి అన్యాయం చేయాలని బీజేపీ అనుకోవడం లేదు. ప్రభుత్వ వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు డీలిమిటేషన్ అంశాన్ని తెరపైకి తెచ్చారు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. "వచ్చే శాసనసభ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణలో అధికారంలోకి వస్తాం. తమిళనాడులో బీజేపీ మరింత బలపడుతోంది. కాంగ్రెస్ పాలిత మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు వస్తే తామే అధికారంలోకి వస్తాం. అన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి జరగాలని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటోంది" అని కిషన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. చెన్నై సమావేశానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టిపోవడం వారి చీకటి ఒప్పందానికి నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో ఇవే రాజకీయ పార్టీలు రాజ్యాంగం మారుస్తారని ప్రచారం చేశారనీ, ఏది జరిగినా ఏ ప్రాంతానికి అన్యాయం జరగదని స్పష్టం చేశారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోకపోతే ముప్పే

(మొదటి తరువాయి)

అన్నారు. రాష్ట్రంలో త్వరలో మరో 24 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన 'జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పెద్ద సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉందన్నారు. వాటిలో ఆశావాహులందరికీ పార్టీ అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించే వారు ఇప్పటి నుంచే సీరియస్‌గా పార్టీ కోసం పని చేయాలని, నిత్యం ప్రజల్లో ఉండాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థులను గెలుపించుకోవాలని తెలిపారు. తెలంగాణలో ఒక్క సీటు తగ్గినా.. ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బీజేపీ స్వతంత్ర సమరయోధులను అవమానపరిచిందని, మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలనే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. మహాత్మాగాంధీ, నెహ్రూ వంటి మహానీయుల గొప్పతనాన్ని మరిపించే విధంగా బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని, మతవాద శక్తుల నుంచి దేశాన్ని



కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇందుకు 'జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్' పేరుతో గ్రామాల్లో పర్యటించి, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కార్యకర్తలకు సూచించారు. లోక్‌సభ స్థానాలను యథావిధిగా కొనసాగించాలని తమిళనాడు సీఎం స్టాలిన్ నేతృత్వంలో జరిగిన సమావేశానికి సీఎం సహా తాను కూడా వెళ్లినట్టు గుర్తు చేశారు. జనాభా ప్రతిపాదికను నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు.

**జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలకు మంత్రి మండలిలో ప్రాతినిధ్యం కల్పించకపోవడంతో జిల్లా ప్రజలు నష్టపోవాల్సి వస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపు సహా కార్యకర్తలకు ఏదైనా సమస్య వస్తే ఎవరికి చెప్పుకోవాలో తమకు అర్థం కావడం లేదన్నారు. ఉమ్మడి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. సామాజిక వర్గాలే అడ్డయితే తాను రాజీనామా చేసి మరొకరిని పోటీలో నిలిపేందుకు కూడా సిద్ధమేనని ప్రకటించారు. ఇదే అంశంపై జిల్లా ముఖ్య నేతలంతా ఓ తీర్మానం చేసి, పార్టీ అధిష్టానానికి పంపారు. ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, వీర్లపల్లి శంకర్, పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలోనే రైతులకు భరోసా

(మొదటి తరువాయి)


సభకు ముందుగా మంకమ్మతోట నుంచి కన్వెన్షన్ హాల్ వరకు బీఆర్ఎస్ నేతలు బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను చెబుతూనే.. కేంద్రంలోని బీజేపీ హయాంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న అన్యాయాన్ని ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసీఆర్ పాలనలో ఉన్న స్థిరత్వం లేక, ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు, రాయితీలు, ఉచిత విద్యుత్తు అందుబాటులో ఉండేవని, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయి రైతుల బతుకులు అగమయ్యాయని తెలిపారు. ఉద్యోగులూ ఇదే స్థితిలో ఉన్నారని, 70శాతం వేతనాలు పెంచి, స్పెషల్ ఇంక్రిమెంట్లు ఇచ్చిన కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన పీఆర్‌సీయే అమలవుతోందని, ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి.. జీతం ఎప్పుడు ఇవ్వగలమో తెలియదని చెబుతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ 2023లో హైదరాబాద్‌లో సభ పెట్టి.. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారని, ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు చెప్పడం తప్ప, పనిలో నిబద్ధతత లేదన్నా రు. యువత కాంగ్రెస్‌ని నమ్మి ఓటు వేసి మోసపోయిందని స్పష్టం చేశారు.

**పార్టీ రజతోత్సవాలతో చరిత్రను వివరించాలి**

బీఆర్ఎస్ రజతోత్సవాలను ఘనంగా నిర్వహించబోతున్నామని, గ్రామాగ్రామాన, ప్రతి జిల్లాలో ఉద్యమ చరిత్రను తెలియజేసేలా ఫొటో ఎగ్జిబిషన్లు, డాక్యుమెంటేషన్‌లు, శిక్షణ తరగతులు ఏర్పాటు చేయబోతున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. 'బండి వెనుక బండి కట్టి.. పదహారు బండ్లు కట్టి' అన్నట్టుగా, ప్రతి కార్యకర్త తన పరిధిలో పార్టీ చరిత్రను ఈ తరం పిల్లలకు గుర్తు చేయాలని పిలుపునిచ్చారు. ఈ రజతోత్సవాల తర్వాత శ్రేణులంతా తిరుగుబాటుకు సిద్ధం కావాలని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, ఇప్పుడు తమను అణిచివేస్తున్న వారిని ఎవరినీ వదలబోమని అన్నారు. రిటైర్మెంట్ అయినా, సప్త సముద్రాలు దాటినా తీసుకొచ్చి మరీ చట్టం ముందు దోషులుగా నిలబెడతామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడికౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజరుకుమార్ సహా పార్టీ సీనియర్‌నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌ఎల్‌బీసీలో 31వ రోజుకు
# చేరుకున్న రెస్క్యూ ఆపరేషన్..

(మొదటి తరువాయి)



మిగిలిన ప్రాంతాల్లో సహాయక చర్యలు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని వివరించారు. సంఘటన జరిగిన నాటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఎన్‌డీఆర్‌ఎఫ్ , ఎస్‌డీఆర్‌ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లో 24 గంటల పాటు శ్రమిస్తున్నాయని వెల్లడించారు.టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) కత్తిరించిన భాగాలను తొలగిస్తూ, వాటర్ జెట్ ద్వారా బురదను తొలగిస్తున్నారు. ఎస్కవేటర్ల ద్వారా మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నారు. ప్రమాద ప్రదేశం వరకు విద్యుత్, వెంటిలేషన్ పునరుద్ధరణ పూర్తయిందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులు, ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు డాక్టర్ హరీష్, ఎస్‌డీఆర్‌ఎఫ్, దక్షిణ మధ్య రైల్వే, అన్వి రోబోటిక్స్, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మళ్లీ బర్డ్‌ఫ్లూ కలకలం




(మొదటి తరువాయి)

కోళ్లను చంపి వాటిని నాలుగు అడుగుల లోతు గుంత తీసి జెసిబి సహాయంతో పూడ్చేశారు. తెలంగాణ వ్యాప్తంగా కోళ్ల పామ్‌లలో పరీక్షలు నిర్వహించాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. బర్డ్ ఫ్లూ ఉన్న కోళ్ల ఫామ్‌కు పది కిలోమీటర్ల పరిధిని రెడ్ జోన్‌గా పరిగణిస్తున్నామని, ఆ ప్రాంతాన్ని మూడు జోన్‌లుగా విభ జించి పర్యవే క్షిస్తున్నామని అధికారులు తెలిపారు. హైదరాబాద్ శివారులో బర్డ్ ఫ్లూ కలకలం రేపడంతో ఆదివారం నగరం లో చికెన్ విక్రయాలు భారీగా తగ్గాయి. చేపలు, మటన్‌కు గిరాకీ పెరిగింది.

# రాయల్స్‌పై సన్‌రైజర్స్ సూపర్ విక్టరీ

(మొదటి తరువాయి)

కిషన్(106 నాటౌట్) మెరుపు సెంచరీతో గర్జించగా.. గత సీజన్ ఫామ్ కొనసాగిస్తూ ట్రావిస్ హెడ్(67) ఊచకోత కోశాడు. భారీ ఛేదనలో సిమర్‌జీత్ సింగ్ దెబ్బకు కష్టాల్లో పడిన ప్రత్యర్థిని కమిన్స్ సేన 242కే కట్టడి చేసింది. సంజూ శాంసన్(66), ధ్రువ్ జురెల్(70)లు పోరాడినప్పటికీ రాజస్థాన్ ఓటమిని తప్పించలేకపోయారు.ఐపీఎల్‌లో రికార్డు బ్రేకర్ అయిన సన్‌రైజర్స్ పంజా విసిరింది. ఉప్పల్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌ను వణికిస్తూ సూపర్ విక్టరీ సాధించింది. టాస్ ఓడినప్పటికీ.. ఇషాన్ కిషన్(106 నాటౌట్ 11 ఫోర్లు, 6 సిక్సర్లు) సుడిగాలి ఇన్నింగ్స్‌తో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. భారీ ఛేదనలో రాజస్థాన్‌కు సిమర్‌జిత్ ఊహించని షాకిచ్చాడు.

ఓపెనర్ యశస్వీ జైస్వాల్(1), కెప్టెన్ రియాన్ పరాగ్(4)ను వరుస బంతుల్లో పెవిలియన్ చేర్చాడు. 24 పరుగులకే ఇద్దరు ప్రధాన బ్యాటర్లు పెవిలియన్ చేరగా.. షమీ ఓవర్లో నితీశ్ నితీశ్ రానా(11) పేలవ షాట్ ఆడి కమిన్స్‌కు తేలికైన క్యాచ్ ఇచ్చాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన సంజూ శాంసన్(66), ధ్రువ్ జురెల్(70)లు ధాటిగా ఆడారు. అర్ధ శతకాలతో చెలరేగిపోతున్న సంజూ(66)ను ఔట్ చేసిన హర్షల్ పటేల్.. 111 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. ఆఖర్లో శుభమ్ దూబే(34), షిమ్రాన్ హిట్‌మైర్(42) ధనాధన్ ఆడినా ఫలితం లేకపోయింది.

**పోటీ పడి మరీ**

ఐపీఎల్ కెరియర్‌లో తొలి శతకం బాదిన ఇషాన్ కిషన్ బౌండరీల మీద బౌండరీలు బాదేస్తూ రాజస్థాన్ బౌలర్లకు మూడు చెరువుల నీళ్లు తాగించాడు. అంతకంటే ముందు ఓపెనర్లు ట్రావిస్ హెడ్(67), అభిషేక్ శర్మ(24)లు నువ్వా నేనా అన్నట్టు పోటీ పడి మరీ ఫోర్లు, సిక్సర్లు కొడుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడి శుభారంభం ఇచ్చారు.

అయితే.. స్పిన్నర్ థీక్షణ ఓవర్లో కవర్స్‌లో భారీ షాట్ ఆడిన అభిషేక్ .. యశస్వీ జైస్వాల్ ఒడుపుగా క్యాచ్ పట్టడంతో ఔటయ్యాడు. 45 పరుగుల వద్ద తొలి వికెట్‌గా అభిషేక్‌ను వెనుదిరిగాక.. ఇషాన్ కిషన్(106 నాటౌట్) జతగా హెడ్ విజృంభించాడు. ఆర్చర్ బౌలింగ్‌లో వరుసగా 4, 6, 4.. ఆఖరి రెండు బంతుల్ని సైతం ఫోర్లుగా మలిచాడు. ఇక థీక్షణ బౌలింగ్‌లో ఇద్దరూ తలా రెండేసి ఫోర్లు బాదడంతో.. ఆరెంజ్ ఆర్మీ జట్టు పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 94 రన్స్ కొట్టింది. ఆ తర్వాత అర్ధ శతకం సాధించిన హెడ్‌ను తుషార్ దేశ్‌పాండే పెవిలియన్ చేర్చాడు. 134 వద్ద ఎస్ఆర్‌హెచ్ రెండో వికెట్ కోల్పోయినా.. నితీశ్ కుమార్ రెడ్డి(5)తో హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నిర్మించాడు ఇషాన్. వీళ్ల జోరుతో 15వ ఓవర్లోనే జట్టు స్కోర్ 200 దాటింది. ఆ తర్వాత హెన్రిచ్ క్లాసెన్(34) అండతో ఇషాన్ మరింత ధాటిగా ఆడి.. సందీప్ శర్మ వేసిన 19వ ఓవర్లో వరుస సిక్సర్లతో సెంచరీకి చేరువయ్యాడు. దాంతో, హైదరాబాద్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేయగలిగింది.

## గాజాలో ఆగని
# మృత్యుఘోష..

(మొదటి తరువాయి)

ఉంటుందని పౌరసమాజం అంటోంది. ఇటీవల కాల్పుల విరమణ ముగిసిన తర్వాత వారం వ్యవధిలోనే మళ్లీ దాడులు మొదలుకాగా.. వీటిలో దాదాపు 673 మంది చనిపోయారు. అయితే, మొత్తం మరణించిన వారిలో సామాన్య పౌరులు, యుద్ధంలో పాల్గొన్న వారు ఎంతమంది ఉన్నారనే విషయంపై గాజా ఆరోగ్యశాఖ స్పష్టత ఇవ్వలేదు. అయితే, ఇజ్రాయెల్ మాత్రం దాదాపు 20వేల మంది మిలిటెంట్లను చంపినట్టు పేర్కొంది. కాల్పుల విరమణ ముగిసిన తర్వాత మళ్లీ దాడులు మొదలుపెట్టిన ఇజ్రాయిల్.. తాజాగా దక్షిణ గాజాపై భీకర దాడులకు పాల్పడుతోంది. శనివారం రాత్రి జరిపిన దాడుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. హమాస్ రాజకీయ నేత సహా పలువురు మహిళలు, చిన్నారులు చనిపోయారు. రఫా నగరాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ సైన్యం ఇప్పటికే ఆదేశించింది. దీంతో పాలస్తీనావాసులు తమ సామగ్రిని పట్టుకొని దుమ్ము రోడ్లపై బారులు తీరిన పరిస్థితి కనిపించింది.

# వాళ్లు బ్రిటిష్‌వాళ్ల కంటే దారుణం



(మొదటి తరువాయి)

అంబేద్కర్‌ల ఆశయాలను నెరవేర్చేందుకే రాజకీయాల్లోకి వచ్చిందన్నారు. "బాబాసాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్‌లు మాకు ఆదర్శం. మా కార్యాలయంతోపాటు పంజాబ్‌లోని ప్రతి ఆఫీసులో వారి ఫొటోలే ఉంటాయి. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆ ఫొటోలను తొలగించి వారికి నచ్చిన వాళ్లవి పెట్టుకున్నారు. గాంధీజీ చిత్రపటం లేదని విమర్శించిన కాంగ్రెస్ కూడా ఇప్పుడు మౌనంగా ఉంది. ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయి" అని కేజ్రీవాల్ ఆరోపించారు. బీజేపీని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించిన ఆయన.. ప్రస్తుత పాలకులు బ్రిటిష్ కంటే దారుణంగా ఉన్నారని మండిపడ్డారు. ఢిల్లీలో బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించేందుకు బీజేపీ ప్రభుత్వం నిరాకరిస్తోందని కేజ్రీవాల్ ఆరోపించారు. యాప్ డౌన్‌లోడ్ చేసుకోకుంటే కండక్టర్లు పింక్ టికెట్ ఇవ్వడం లేదన్నారు. సౌకర్యాలు కల్పించకపోగా.. గతంలో ఉన్న వాటిని ఉపసం హరించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే మహిళలకు రూ.2500 ఇవ్వాల్సి ఉందని, కానీ ఇంకా ఆ కార్యక్రమం ప్రారంభించలేదన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో బీజేపీ విఫలమైందని కేజ్రీవాల్ ఆరోపించారు.

## తెలుగు పంచాంగం 24/3/2025 సోమవారం



సూర్యోదయం – సూర్యాస్తమయం:
సూర్యోదయం: 6:20
సూర్యాస్తమయం: 6:23
తిథి:
కృష్ణ పక్ష దశమి –ఉదయం 6:58 నుండి మార్చి 25 ఉదయం 8:49 వరకు
నక్షత్రం:
ఉత్తరాషాఢ – ఉదయం 5:14 నుండి మార్చి 25 ఉదయం 7:18 వరకు
అశుభ సమయాలు (దోష కాలాలు):
రాహుకాలం: ఉదయం 7:50 నుండి 9:20 వరకు
యమగండం: ఉదయం 10:50 నుండి 12:20 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 11:08 నుండి 11:56 వరకు
సాయంత్రం 3:10 నుండి 3:58 వరకు
వర్జ్యం: రాత్రి 11:28 నుండి మార్చి 25 ఉదయం 1:14 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు):
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:47 వరకు
అమృతకాలం: సాయంత్రం 4:40 నుండి 6:26 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:42 నుండి 5:30 వరకు

# భగత్ సింగ్ చరిత్రను పుస్తక పాఠ్యాంశము లో చేర్చాలి



**కల్వకుర్తి, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి 94వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్ననాటి నుండే ఆంగ్లేయుల పరిపాలన వారి దోపిడి విధానం పరదేశ పాలకులు పెత్తనం పై తిరుగుబాటు చేశారని కేవలం 23 సంవత్సరాల వయసులోనే దేశం కోసం ప్రాణాలు లెక్క చేయకుండా ఆయన సహచరులు అయినటువంటి రాజగురు,సుఖదేవ్ ల ఉరి కంభం ఎక్కిన సమరసిల పోరాట యోధుడని అని అన్నారు ఆయన 1907 సంవత్సరంలో సర్దార్ కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు జన్మించిన భగత్ సింగ్ వారి బంధువులు, కుటుంబ సభ్యులు అంతా దేశ విముక్తి పోరాటంలో ఉన్నారని వారి స్ఫూర్తితో 11 సంవత్సరాల వయసు నుండే స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడం కాకుండా అనేక రచనలు చేశారని ఆయన రాసిన వ్యాసాలు ప్రజలను కదిలించాయి అని తెలిపారు ఈనాడు భగత్ సింగ్ చరిత్రను కనుమరుగు చేయడం కోసం పుస్తకాలలో పాఠ్యాంశాల నుండి తొలగించడం ప్రభుత్వ కార్యాలయంలో ఫోటోలు తీయడం చూస్తే బాధ కలుగుతుందని ఆయన వాపోయారు ఆయన పోరాటం స్ఫూర్తిని నేటి యువత అర్థం చేసుకొని దేశం కోసం దేశ ప్రజల కోసం తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు పోరాట సమయంలో కులం మతం ప్రాంతం అని తేడా లేకుండా వారు పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి ఆంజనేయులు, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శ్రీనివాసులు,సివిల్ సప్లై గోదాం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ బాలయ్య, సిఐటియు నాయకులు రాజు నరేష్ మల్లేష్ రాధాకృష్ణ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మ తల్లిని దర్శించుకున్న రమావత్ రవీంద్ర కుమార్



**కడ్తాల్, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మైసిగండి మైసమ్మ తల్లి దేవాలయాన్ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, మైసమ్మ తల్లి అనుగ్రహం ప్రతి ఒక్కరికీ అందాలని ఆకాంక్షించారు. రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, భక్తి భావాన్ని పెంపొందించుకోవడం మన ఆధ్యాత్మిక జీవనానికి కీలకమని, మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషం వెల్లివిరియాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, నల్ల రఘుమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం



**మాడుగుల, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సిర్సన గండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధానంలో వనభోజన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు గౌని మల్లేష్, నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు సూదిని శివరాం రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు రావిరాళ్ల మహాదేవ్ శర్మ, జక్కుల జంగయ్య యాదవ్, ఎమ్మే శ్రీశైలం పాల్గొన్నారు. మండల బీజేపీ మాజీ ఉపాధ్యక్షుడు ఎర్కలి కాటం, కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ మెట్టు శ్రీనివాస్, బీజేపీ నాయకులు ఎమ్మే పర్వతాలు, కాట్ల శ్రీను, ఈర్లపల్లి మధు, అన్నెపాక కృష్ణ, కొత్తపల్లి యాదయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వనభోజనాన్ని విజయవంతం చేశారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ,ట్రాక్టర్లు సీజ్



**కల్వకుర్తి, మార్చి23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ,ట్రాక్టర్లను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై మాధవ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో,జేపీ నగర్ దగ్గర ఇసుక తరలిస్తున్న లారీ,ట్రాక్టర్ల వాహనాలను పట్టుకొని,వాటిని స్టేషన్‌కు తరలించామని తెలిపారు.కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక,మట్టి తోవ్వకాలు చేస్తే సీజ్ చెయ్యడంతోపాటుగా,సంబందిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## పతంగి రాజు భూపాల్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన షాద్నగర్ భాజపా నాయకులు



**షాద్ నగర్, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా బీజేపీ రూరల్ అధ్యక్షుడుగా ఎన్నికైనా శ్రీ పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను మర్యాదపూర్వక కలిసి సన్మానించిన షాద్ నగర్ బీజేపీ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్, లీగల్ సెల్ నాయకులు కాసోజు శివ. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో జరగబోయే ప్రతి ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి లు విజయం సాధించాలని కోరారు ప్రతి కార్యకర్త ఒక్క సైనికుడిలా పని చేసి భారతీయ జనతా పార్టీ ని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు మురళీధర్ రెడ్డి, కిరణ్ గౌడ్ ,శేఖర్ గౌడ్ ,కటికల రాజు,రాఘవేందర్,శ్రీనాథ్,రాజు,అజయ్, మనోహర్,కందివనం అజయ్ ,శేఖర్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోండి

**–కడ్తాల్ మండల వ్యవసాయ అధికారి ఎ. శ్రీలత**

**కడ్తాల్, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండలానికి చెందిన మహిళా రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కడ్తాల్ మండల వ్యవసాయ అధికారి ఎ. శ్రీలత తెలిపారు. 2024 – 2025 సంవత్సరానికి గాను వ్యవసాయ పరికరాలు అవసరం ఉన్న మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీపై పరికరాలు అందజేయడం జరుగుతుందని అర్హులైన మహిళా రైతులు ఈనెల 25 –3– 2025 వరకు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. మరిన్ని వివరాలకు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని వారు తెలిపారు.

## జూపల్లి గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం



**చారకొండ, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామ శివారులో కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రావిచెట్టు బావి తండాకు చెందిన రత్నావత్ లోకిలాల్, వయసు 35 సంవత్సరాలు, తన ఆటోలో మేకలను తీసుకొని జూపల్లి సంతకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. రత్నావత్ అంజయ్య, వయసు 45, మరియు రత్నావత్ కార్తీక్, వయసు 13, కూడా ఆటోలో ప్రయాణిస్తూ ఉండగా ఈ దుర్ఘటన జరిగింది. లారీ నెంబర్ KA 34 C 7032, మహారాష్ట్రకు చెందిన డ్రైవర్ శైలేష్ స్వామి నిర్లక్ష్యంగా అతివేగంతో నడిపిన వాహనం రోడ్డు ప్రొవైడర్ ఛానల్‌ను ఢీకొట్టి ఆటోను ఢీ కొట్టడంతో ప్రమాదానికి దారి తీసింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ముగ్గురికి గాయాలు కావడం, లారీ అదుపు తప్పి బోల్తా పడడం పలువురిని కలవరపెట్టింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసు అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామస్థులు ఈ ప్రమాదంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. క్షతగాత్రుల ఆరోగ్యంపై అంతా కాసింత ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు.

## శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



**కుత్బుల్లాపూర్, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం రాజీవ్ గృహకల్పలో శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ 6వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో రాజీవ్ గృహకల్ప వాసులు, చుట్టుపక్కల బస్తీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి భావాన్ని ప్రదర్శించారు. వార్షికోత్సవ కార్యక్రమానికి 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ కంది శ్రీరాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్, శ్రీనివాస్, జయసింహారెడ్డి, బాలవర్ధన్ రెడ్డి, లక్ష్మణ్, యోగి, సోమనాథ్, ప్రసాద్, అర్జున్, హరి, రాజు గౌడ్, నరసింహ గౌడ్ ఈ వేడుకల విజయవంతానికి కృషి చేశారు. కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఈ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం సంతోషకరమని, శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషం వెల్లివిరియాలని కోరుకున్నారు. ఈ వేడుకలు భక్తుల హృదయాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి.

## జానంపేట గుండుకేరి దేవాలయాల నిర్మాణానికి నందిగామ శ్రీనివాస్ విరాళం



**ఫరూక్ నగర్, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్**
: జానంపేట గ్రామం, గుండుకేరిలో హనుమాన్ మరియు శివాలయం పునర్నిర్మాణానికి ఫరూక్ నగర్ 13వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నందిగామ శ్రీనివాస్ తన భక్తిని చాటుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ పెద్దలకు 2500 ఇటుకల విరాళాన్ని అందజేసి, ఆధ్యాత్మికతకు తన మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆధ్యాత్మికత అనేది శరీరం, మనస్సు, భావోద్వేగాలు మరియు శక్తులను ఒక నిర్దిష్ట స్థాయి పరిపక్వతకు పెంపొందించుకునే మార్గమని, ఆధ్యాత్మిక చింతన మన జీవితాలను మరింత సమర్థవంతంగా మార్చగలదని వివరించారు. ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆలయ నిర్మాణానికి స్థానిక కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువకులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూనుకోవడం అభినందనీయమని శ్రీనివాస్ కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆదర్శమూర్తుల ఆలోచనలు అమలుపరచుకుందాం

-గంగవరం రామకృష్ణారెడ్డి



**వనపర్తి,మార్చి 23( నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆదర్శమూర్తుల జన్మదినాలను వర్ధంతిలను జరుపుకోవడంతో పాటు వారి ఆలోచనలకు తగ్గట్టుగా మనం నడుచుకుందామని, వారి ఆశయాలను అమలు చేసుకుందామని వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారము భగవత్ సింగ్, రాజ్ గురువు, సుఖదేవ్ ఇలా వర్ధంతి సందర్భంగా నీలగిరి ఎక్స్ప్రెస్ న్యూస్ తో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలను వదిలిన వీరుల మరణ గాథలెన్నో విన్నా, చదివినా, ఎంతో తెలుసుకున్న మనమెంతో ఎదిగిన, వారుసంపాదించిన స్వతంత్రాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ ఓటును అమ్ముకుంటున్న, ఓ యువకులారా, ఓట్లు కొంటున్నా ప్రజాప్రతినిధులారా,ఆదర్శమూర్తుల జన్మదినానికి, వర్ధంతికి పూల మాలలు వేసి స్మరించుకోవడం మాత్రమే కాదు వారిఆశయాలను నిలబెట్టడం, వారి ఆలోచనలకు పదులు పెట్టడం ప్రతి భారతీయుడి బాధ్యత అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను అని ఆయన అన్నారు.ఒక్కొక్క భారతీయుడు ఒక భగవత్ సింగ్ కావాలి, ఒక్కొక్కరు ఒక సుఖదేవు లాంటి శిశు వులను తయారు చేయాలి రోజుకో రాజు గురువుల ఎదగాలి, పంచభూతాలను పదిలంగా ఉంచుకోవడమే మానవ లక్ష్యం, మతాలను మర్చిపోదాం, కులాల పేరుతో జరుగుతున్న కుట్రలను తిప్పికొడదాం కాలుష్యం లేని భారతాన్ని నిర్మిద్దాం.

## పాఠకులకు గమనిక:




**మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.**

**మమ్మల్ని సంప్రదించడానికి:**

**ఇమెయిల్:** neelagiriexpress@gmail.com

**సంప్రదింపు నెంబర్: 9705770909**

**మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.**

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# సూర్యుడు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ సజీవం

-కూనంనేని సాంబశివరావు



**వనపర్తి,మార్చి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** సూర్యుడు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉద్ఘాటించారు. ఆదివారం దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ శతజయంతి సభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. కొందరు కమ్యూనిస్టు పార్టీల పని అయిపోయిందని అంటున్నారని, ప్రజా సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీకి అంతం లేదన్నారు. అధికారం కోసంరోజుకోపార్టీ మారే వారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని,కమ్యూనిస్టు పార్టీలను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో అధికారం లేకపోయినా సిపిఐ వందేళ్లుగా సజీవంగా ఉందన్న విషయం వారు తెలుసుకోవాలన్నారు. దేశంలో జనతా పార్టీ, లోక్ దళ్, స్వతంత్ర పార్టీ అధికారంలో కొంతకాలం ఉన్నాయని, అధికారం పోగానే కనుమరుగయ్యాయని విమర్శించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్లుహిందూ మతాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి రాజకీయం చేయటం నీచమన్నారు.రాముడు హిందూమతం 500 ఏళ్ల కింద పుట్టిందని, బిజెపి వందేళ్ళ క్రితం పుట్టిందని, బిజెపి లేకముందు ప్రజలు రామున్ని దేవున్నిగా కొలిచారని, హిందూ మతాన్ని ఆచరించారని గుర్తు చేశారు. ప్రజలు గమనించాలన్నారు. కష్టజీవుల కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతోందని, సంపన్న వర్గాల వారు ఉండే బిజెపి, కాంగ్రెస్ పార్టీ నేతలకు కమ్యూనిస్టు పార్టీలు అంటే కంటగింపు అన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ తదితర పార్టీలు కమ్యూనిస్టు పార్టీని వాడుకొని మోసం చేశారని విమర్శించారు. మోసపోవటం కమ్యూనిస్టు పార్టీల వంతైందన్నారు. పెద్ద దొంగ కంటే చిన్న దొంగ మేలు అన్నట్టు బిజెపి, బీఆర్ఎస్ లు అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టామన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దోచుకుందని విమర్శించారు. ఇప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని కాంగ్రెస్పై విమర్శల దాడి చేయటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్తో పొత్తులు శాశ్వతం కాదని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులు సొంతంగాపోటీ చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలను ఆదరించి అభిమానించేవారు కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ మాట్లాడుతూ.. బిజెపి మతతత్వ విధానాలను తిప్పి కొట్టాలన్నారు. దేశ సంపదను సంపన్నులకు దోచిపెడుతోందన్నారు. సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షత వహించారు. సభకు ముందు వనపర్తి శ్వేతా నగర్ సిపిఐ ఆఫీస్ నుంచి అంబేద్కర్ చౌక్ రాజీవ్ చౌక్ ఇందిరాపార్క్ వివేకానంద చౌక్ మీదుగా దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ వరకు ఎర్రజెండాలు ఎర్ర చీరలు కండువాలు ధరించి డప్పు వాయిద్యాలతో మహిళలు నృత్యం చేస్తూ, పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, అబ్రహం, మోష, రాబర్ట్, గోపాలకృష్ణ, శ్రీహరి,ఎత్తం మహేష్, రవీందర్, కృష్ణవేణి, గీత, కుతుబ్, నరసింహ శెట్టి, లక్ష్మీనారాయణ, డంగు కుర్మయ్య, యూసఫ్, కాకం బాలస్వామి, నరేష్, వంశి, భూమిక, శిరీష, సహదేవుడు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగ నాయక స్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

**మాడుగుల, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మాడుగుల మండలం కుబ్య తండ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీరంగ నాయక స్వామి దేవాలయంలో నవమి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రామ ప్రజల భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ ఉత్సవాలు, భక్తులను ఆధ్యాత్మిక అనుభూతిలో ముంచెత్తుతున్నాయి. ఈ వేడుకలు సోమవారం, నేడు ఉదయం 7 గంటలకు హోమములతో ప్రారంభమవుతాయి. పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం విశేషమైన ఆధ్యాత్మికతతో నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కల్వకుర్తి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొననున్నారు. ఈ వేడుకలకు ఆలయ పూజారులు నేనావత్ దవురాజ్, నేనావత్ బోద్య, నేనావత్ చత్రు, నేనావత్ బద్దు కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామపంచాయతీ నాయకులు, మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్, మాజీ ఎంపిటిసి భారతి గోపి నాయక్ మరియు ఇతర గ్రామ పెద్దలు కూడా ఈ వేడుకల విజయానికి సహకరిస్తున్నారు. భక్తులు స్వామివారి ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలు గ్రామ ప్రజల ఐక్యతను పెంపొందిస్తూ, సాంస్కృతిక వారసత్వానికి కొత్త గౌరవాన్ని ఇస్తున్నాయి. శ్రీరంగ నాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మికతకు అంకితమై గ్రామ ప్రజల జీవనానికి దిశానిర్దేశమవుతున్నాయి.

# గ్రామగ్రామాన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టాలి



**రంగారెడ్డి, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఏఐసీసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" పేరుతో ప్రతి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టాలని నిర్ణయించారు. ఈ యాత్రకు సంబంధించి ఆదివారం ఉదయం జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ర రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీరపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు కూడా ఈ సమావేశానికి హాజరై, యాత్ర విజయవంతం చేయడానికి తమ మద్దతు ప్రకటించారు. ఈ యాత్ర ద్వారా రాజ్యాంగ పరిరక్షణకు ప్రజల్లో అవగాహన పెంచడం, సమాజంలో ఐక్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఇస్లాం దైవభక్తికి సూచిక రంజాన్ మాసం ఇఫ్తార్ విందు

-బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్

-హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, పలువురు నాయకులు


-ఫరుఖ్ నగర్ ఖాజిపుర మజీద్ వద్ద మున్సిపాలిటీ 15వ వార్డు బీఆర్ఎస్ ప్రెసిడెంట్ సాదిక్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**ఫరుఖ్ నగర్, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ముస్లింలు ప్రతి యేటా అత్యంత భక్తిశ్రద్ధలతో నెలరోజుల పాటు జరుపుకునే రంజాన్ పర్వ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఇస్లాం దైవభక్తికి నిదర్శనమని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఫరూఖ్ నగర్ ఖాజిపుర మజీద్ వద్ద మున్సిపాలిటీ బీఆర్ఎస్ 15 వ వార్డు ప్రెసిడెంట్ సాదిక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్న అనంతరం మాట్లాడారు. తెలంగాణ గడ్డ భిన్న సంస్కృతులకు పుట్టినిల్లని, అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఈ ప్రాంతంలో జీవనం సాగిస్తుంటారని అభిప్రాయపడ్డారు. కులాలకు, మతాలకు అతీతంగా పర్వదినాలను జరుపుకోవడం ఇక్కడ ప్రజల సంస్కృతి అని, ఇఫ్తార్ విందు ల్లో పాల్గొనడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. సాదిక్ ఇఫ్తార్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ కౌన్సిలర్లు కానుగు ఆనంతయ్య, యుగంధర్, బచ్చలి నరసింహా, నాయకులు చీపిరి రవి యాదవ్, చెట్ల నరసింహా, మోబిన్ ఘోరీ, గౌస్ జానీ, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), చిన్న యాదగిరి, భిక్షపతి, నవీన్ పులిజాల, పవన్ సింగ్, బిలాల్, అష్రఫ్, యూసుఫ్, పర్వేజ్, చెర్క శివ, మంగ శ్రీశైలం, అజహార్, మధు, పాండు, రాజశేఖర్, మల్లేష్, వినోద్, రియాజ్ తదితరులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ త్యాగశీలత నేటి యువతకు మార్గదర్శనం కావాలి

నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి.



**మహబూబాబాద్ మార్చి 23 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** దేశం కోసం నాడు భగత్ సింగ్ చేసిన పోరాటం నేటి యువతకు మార్గదర్శనం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.

కురవి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు సిపిఐ ఆధ్వర్యంలో భగత్సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం రాజ్ గురు, సుకుదేవ్ లతో విప్లవ పంథాలో పోరాటాన్ని నడిపి, పార్లమెంటుపై పొగ బాంబు విసిరి దేశ ప్రజల స్వతంత్ర ఆకాంక్షను వెలిబుచ్చి, ఆంగ్లేయుల కుట్రలో భాగంగా 23 సంవత్సరాల వయసులోనే చిరునవ్వుతో ఉరి తాడును ముద్దాడి , యువతలో దేశభక్తిని రేకెత్తించిన మహోన్నత త్యాగశీలి భగత్ సింగ్ అని, నాటి నుండి నేటి వరకు యువతకు ఆదర్శప్రాయుడుగా స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న బుడం వెంకన్న దూది కట్ల సారయ్య బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు, నిలిగొండ నాగేశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సింగిరెడ్డి దంపతులు



**వనపర్తి,మార్చి23( నీలగిరి ఎక్స్ ప్రెస్):** హైదరాబాద్ కౌకూరు మస్తాన్ దర్గాలో రాయిగడ్డ (వనపర్తి)కి చెందిన తైలంరమేష్ చేసిన కందూర్ కార్యక్రమములో మాజీమంత్రి సింగిరెడ్డి.వాసంతి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు.అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ముస్లిం పెద్దలు మాజీ మంత్రి నిరంరెడ్డి దంపతులను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిని సన్మానించిచారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
- మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
- నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
- ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
- చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
- కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి.. రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం

- భూ భారతి చట్టం-2025తో రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు
- క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు సేవలందించేందుకు అందుబాటులోకి 10,954 మంది గ్రామ పాలన అధికారులు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే సైనికులుగా పని చేస్తాం
- అనతికాలంలోనే ప్రభుత్వ సహకారంతో ఎన్నో విజయాలు సాధించుకున్నాం
- తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల ఏర్పాటు
- పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను మాతృ సంస్థ లోకి తీసుకోవడం గొప్ప విజయం
- తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు కోల్పోయిన అధికారాలను భూభారతి చట్టంతో పునరుద్ధరించుకున్నాం
- సీఎం రేవంత్‌రెడ్డిగారికి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్‌రెడ్డిగారికి ప్రత్యేక ధన్యవాదాలు
- రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి...





**హైదరాబాద్, మార్చ్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్రంలో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) చైర్మన్ లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం త్వరలోనే గ్రామ పాలన అధికారులను అందుబాటులోకి తేనున్నట్టుగా చెప్పారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే .. మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా కృషి చేస్తుందన్నారు. నాడు రైతులకు, ప్రజలకు దూరాభారంగా ఉన్న రెవెన్యూ సేవలు సైతం నేడు అందుబాటులోకి వచ్చాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు, మంత్రివర్గం, రెవెన్యూ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ మరియు ప్రభుత్వ పెద్దల, ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలు సొంతం చేసుకుని తెలంగాణ ఉద్యోగ జేఏసీ రాష్ట్రంలోని ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే సైనికులుగా రెవిన్యూ ఉద్యోగులుగా పనిచేస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉద్యోగులకు అండగా నిలుస్తూ ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో అనేక విజయాలు సాధించి ఉద్యోగులు ఆత్మాభిమానాన్ని రెట్టించిన ఉత్సాహంతో ఉద్యోగులు ప్రభుత్వానికి, ప్రజా సంక్షేమానికి అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ అనతి కాలంలోనే ఎన్నో చారిత్రక విజయాలు సాధించుకున్నామని తెలిపారు. 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడం, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారిగా 10,954 పోస్టుల ఏర్పాటు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి గుర్తు చేశారు.జీఓ నం.317తో రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం బదిలీలను చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తిరిగి మాతృశాఖలోకి తీసుకోవడం, పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలు అన్నారు. 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం జరిగిందన్నారు. 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం జరిగిందన్నారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమమే కావచ్చు, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాలను గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఏర్పడిందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని విజయాలు సాధించుకుంటామని లచ్చిరెడ్డి తెలిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి పాటు డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, ఆదిలాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామలా దేవి, మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తహసీల్దార్లు, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా టీజీఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షులు సిడాం పోచయ్య, అధ్యక్షులు రాథోడ్ ప్రకాష్, జనరల్ సెక్రటరీ కమలాకర్, మంచిర్యాల జిల్లా టీజీఆర్ఎస్ఏ అధ్యక్షులు ఆలం పోచయ్య, జనరల్ సెక్రటరీ ఆత్రం ప్రహ్లాద్, మహిళా అధ్యక్షురాలు శ్రావణి, నిర్మల్ జిల్లా టీజీఆర్ఎస్ఏ అధ్యక్షులు మేస్రం బాబురావు, జనరల్ సెక్రటరీ నాంపల్లి శ్రీనివాస్, ఆదిలాబాద్ జిల్లా టీజీఆర్ఎస్ఏ అధ్యక్షులు జాదం రామారావు, జనరల్ సెక్రటరీ నారాయణ, వీపీవో (వీఆర్వో) నాయకులు సుభాను, ఫక్రుదాస్, స్వామిదాస్, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలోని తిమ్మినోలు పల్లిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గండికోట రాజు కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరై, రాజు కుమారుని ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, రాచూర్ మాజీ ఎంపిటిసి గుత్తి వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జంగిలి ఆనంద్, జోగు రవికుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం జన్మదిన వేడుకలు



**కడ్తాల్, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుగట్టి అశోక్ ఆధ్వర్యం వహించారు. వేడుకలకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మరియు ప్రజల హాజరుతో ఉత్సాహభరితంగా సాగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ సెల్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు పోతుగంటి శంకర్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమాన్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్చునాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్, యాదగిరి రెడ్డి, కంబాల రామకృష్ణ, మరియు లక్పతి నాయక్ తదితరులు హాజరయ్యారు. అలాగే కల్వకుర్తి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, ఈర్లపల్లి మల్లేష్, కొత్తపేట శీను, ఇమ్రాన్ బాబా, చేరిపోటి రామస్వామి, శ్రీశైలం, ముత్తి రేణు, శివ మహేష్, సభవ రమేష్ లాంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# చెడు ఆలోచనలకు దూరంగా ఉండి అల్లాపై విశ్వాసం ఉంచాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"
- రంజన్ ఇఫ్తార్ వేడుకలు హాజరైన ఎమ్మెల్యే తదితర ప్రముఖులు
- ప్రముఖ రియాల్టర్ సయ్యద్ ఇబ్రహీం, జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్



**షాద్ నగర్, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : రంజాన్ మాసం మనలో సోదర భావాన్ని పెంపొందించే విధంగా,
చెడు ఆలోచనలకు దూరంగా ఉండి అల్లా పై విశ్వాసం ఉంచాలని ఇఫ్తార్ విందులు సర్వమత సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్యారడైజ్ కాలనీలో సయ్యద్ హుస్సేని మస్జిద్ లో ప్రముఖ రియాల్టర్ సయ్యద్ ఇబ్రహీం, జాకీర్ హుస్సేన్ ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందులో సయ్యద్ ఇబ్రహీం కు ఎమ్మెల్యే శంకర్ ఖర్జూర పండ్లు తినిపించారు. అదేవిధంగా పలువురు మైనార్టీ నేతలు ప్రముఖులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమం అని కొనియాడారు. మరో వ్యాపార వేత్త జాకీర్ హుస్సేన్ ను ఎమ్మెల్యే శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత సయ్యద్ ఇబ్రహీం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ నేతలు కృష్ణారెడ్డి సయ్యద్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, అన్వర్ బాలరాజ్ గౌడ్ చంద్రశేఖర్ సత్యనారాయణ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాయికల్ శ్రీనివాస్ సయ్యద్ ఖదీర్ ముబారక్ అలీ ఖాన్,, కృష్ణ కె కె కృష్ణ,శేఖర్,లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కత్తెర పురుగు నివారణ రైతులకు అవగాహన సదస్సు



**కేసముద్రం,మార్చి 23, (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం పరిధిలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం , వ్యవసాయ కళాశాల వరంగల్ విధ్యార్థులు రేపాక రోహిణి,, సిరి, శ్రేయ, ఉష) ఆర్ ఎ డబ్ల్యు ఈ పి ప్రోగ్రామ్ లో భాగంగ ఉల్లికొడు మరియు కత్తెర పురుగు యొక్క యజమాన్య పధతుల గురించి రైతులకి అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆరెద్రపు శ్రీనివాస్ గడిపెల్లి రవికుమార్ అంబటి నాగమల్లు సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి కాసు సతీష్ లింగాల యుగేందర్ గునుగంటి శ్యామ్ కొనకటి ఐలయ్య రైతులు పాల్గొన్నారు

# సర్వైకల్ స్పాండిలోసిస్

## ఆధునిక జీవనశైలికి అద్దం పడుతున్న ఆరోగ్య సమస్య



నేటి వేగవంతమైన జీవనశైలి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గంటల తరబడి కంప్యూటర్ ముందు కూర్చోవడం, మొబైల్ ఫోన్ల వినియోగం, శారీరక శ్రమ లోపం - ఇవన్నీ అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. ఈ నేపథ్యంలో సర్వైకల్ స్పాండిలోసిస్ అనేది తరచుగా కనిపించే సమస్యగా మారుతోంది. ఇది ప్రధానంగా మెడ భాగంలో ఉన్న వెన్నెముక కీళ్ళు, నరాలు, డిస్కుల క్షీణత వల్ల ఏర్పడుతుంది. వయస్సు పెరగడం ఒక ప్రధాన కారణం అయినప్పటికీ, నిరాడంబరమైన జీవనశైలి, పొరుగు అలవాట్లు ఈ సమస్యను యువతలోనూ విస్తృతంగా ప్రబలించాయి.

**సమస్య మూలాలు - మారుతున్న జీవనశైలి దుష్ప్రభావం**

సర్వైకల్ స్పాండిలోసిస్ వెనుక ఉన్న ప్రధాన కారణం ఎముకలు, నరాల క్షీణత. సాధారణంగా ఇది వృద్ధాప్యం అనుభవిస్తున్న వారిలో కనిపించినప్పటికీ, ఆధునిక జీవనశైలిలో వ్యాయామం లేకపోవడం, పొరుగు పోస్ట్చర్ ( Posture ) సమస్యను మరింత వేగంగా పెంచుతోంది.

**తప్పుడు భంగిమలో కూర్చోవడం**
**ఎక్కువసేపు మొబైల్, ల్యాప్‌టాప్ వినియోగం**
**శ్రమ లోపం, ఊబకాయం**
**పునరావృత మానసిక ఒత్తిడి**

ఈ కారణాలు మెడ ఎముకలు, డిస్కులపై ఒత్తిడిని పెంచి, నరాలను ఒత్తిడికి గురిచేస్తాయి. ఇది కాలక్రమేణా నొప్పి, గట్టిపడటం, కదలిక లోపం వంటి లక్షణాలకు దారితీస్తుంది.

**లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదు**

సర్వైకల్ స్పాండిలోసిస్ శరీరానికి రుగ్మత కలిగించే వ్యాధి. దీని లక్షణాలు ప్రారంభ దశలో తేలికగా కనిపించినప్పటికీ, దీర్ఘకాలంగా నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తాయి.

**మెడ నొప్పి:** దీర్ఘకాలిక నొప్పి, మెడ కదిలించడంలో ఇబ్బంది.

భుజాలు, చేతులకు నొప్పి: నరాలపై ఒత్తిడి వల్ల చేతుల్లో మిరిగటం, బలహీనత.

**తలనొప్పి:** మెడ నుండి తల వెనుక భాగానికి వ్యాపించే నొప్పి.

**తీవ్రమైన గడ్డకట్టడం:** మెడ కదలికలో పరిమితి.

**వేపులూపు, అసంతులనం:** నరాల ఒత్తిడి అధికమైతే దడదడలు, మతిమరుపు.

**నివారణకు ముందడుగు - ఆరోగ్యకరమైన జీవనశైలి**

ఈ సమస్యను నివారించేందుకు ప్రాథమికంగా జీవనశైలిలో మార్పులు తీసుకురావడం చాలా ముఖ్యం. వ్యాయామం, సరైన పోస్ట్చర్ పాటించడం, ఆహార నియమాలు ఈ వ్యాధిని ముందుగానే అడ్డుకోవడంలో సహాయపడతాయి.

**తినవలసిన ఆహారం:**

కాల్షియం, విటమిన్-డి అధికంగా - పాల ఉత్పత్తులు, ఆకుకూరలు.

ఓమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు - చేపలు, అవిసె గింజలు, వాల్‌నట్స్.

యాంటీ-ఇన్ఫ్లమేటరీ ఆహారం - ఉల్లిపాయ, వెల్లుల్లి, తాజా పండ్లు.

**మానుకోవాల్సిన ఆహారం:**

-ప్రాసెస్డ్ ఫుడ్, అధిక కొవ్వు పదార్థాలు.
-అధిక ఉప్పు, కాఫీ, ఆల్కహాల్.
-కార్బొనేటెడ్ డ్రింక్స్, ఫాస్ట్ ఫుడ్.

**హోమియోపతి - సహజమైన ఉపశమనం**

సర్వైకల్ స్పాండిలోసిస్ చికిత్సలో హోమియోపతి ఒక ప్రభావవంతమైన మార్గం. ఇది శరీరంలోని సహజమైన స్వస్థతను ప్రోత్సహిస్తూ, నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. లక్షణాలపై ఆధారపడి ప్రత్యేకంగా మందులు ఇవ్వడం దీని ప్రత్యేకత.

Rus Tox - చలిలో నొప్పి పెరగడం, కదిలితే ఉపశమనం కలిగే లక్షణాలకు.

Bryonia - కదిలితే నొప్పి పెరిగే వారికి.

Hypericum - నరాల నొప్పి, మిరిగే లక్షణాలకు.

హోమియోపతి చికిత్స వల్ల నొప్పిని తగ్గించడంతో పాటు, నరాల ఒత్తిడిని నియంత్రించి, దీర్ఘకాలిక ఉపశమనం అందించగలదు.

**భవిష్యత్తు కోసం నేటి జాగ్రత్తలు**

సర్వైకల్ స్పాండిలోసిస్‌ను నిర్లక్ష్యం చేయడం భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలకు కారణమవుతుంది. సరిగ్గా కూర్చోవడం, తగిన వ్యాయామం, పోషకాహారం అనుసరించడం ద్వారా దీన్ని నియంత్రించవచ్చు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉంది.

వ్యాసకర్త
డాక్టర్.వాస సింధుజ



# ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి




**అచ్చంపేట, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

అచ్చంపేట పట్టణ కేంద్రంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట నియోజకవర్గ ఇంచార్జి పెరుముల గోపాల్ నేతృత్వం వహించారు. వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్ధంతి కార్యక్రమం స్థానిక ప్రజలతో పాటు రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ డ్రైవర్లు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ, భగత్ సింగ్ త్యాగాలను భావితరాలు గర్వంతో గుర్తుంచుకోవాలని, ఆయన చేసిన కార్యాలు అందరికీ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. భవిష్యత్‌ను ప్రగతిశీల దిశగా నడిపించడంలో భగత్ సింగ్ చూపిన మార్గం మనకు మార్గదర్శకమని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబాబాద్ చౌక, అక్బర్, కాజా అన్వర్ తదితరులు పాల్గొని ఈ ఘనమైన వేడుకను విజయవంతం చేశారు. భగత్ సింగ్ ఆత్మనిబ్బరత, దేశభక్తి భావజాలం ప్రతీ ఒక్కరికీ ప్రేరణనిచ్చేలా ఈ కార్యక్రమం సాగింది.

# వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మెంబర్‌గా డా. జగన్ గౌడ్ నియామకం




**న్యూ ఢిల్లీ, మార్చి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఢిల్లీలో అశోక ఇంటర్నేషనల్ హోటల్‌లో భారత్ గౌరవ రత్న శ్రీ సమాన్ అవార్డుల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాడుగుల మండలం, రంగారెడ్డి జిల్లాకు చెందిన సుప్రీం కోర్టు అడ్వకేట్ డా. జగన్ గౌడ్‌ను వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మెంబర్‌గా ఎన్నుకొన్నారు. డా. జగన్ గౌడ్ సుప్రీం కోర్టు అడ్వకేట్‌గా తన సేవలను అందించడమే కాకుండా, పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలపై పోరాడి, వారి హక్కుల పరిరక్షణ కోసం ఎన్నో కృషులు చేశారు. ఆయన కృషిని గుర్తించిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్, లైఫ్ మెంబర్‌గా గుర్తింపు అందించారు. ఈ సందర్భంగా ఆయనకు మెంబర్‌షిప్ సర్టిఫికెట్ మరియు గుర్తింపు కార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డా. జగన్ మాట్లాడుతూ, ఈ గుర్తింపుతో తనకు గౌరవం మరియు సంతోషం కలిగిందని, తనకు మద్దతుగా నిలిచిన కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ంఈ కార్యక్రమానికి ఢిల్లీ పోలీస్ ఆఫీసర్ కిరణ్ సేతు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కవిత బజాజ్, లోక్‌సభ సభ్యురాలు సుమిత్ర ఖాన్, ఇండియన్ యూనివర్సిటీ జాయింట్ సెక్రటరీ ఆలోక్ కుమార్ మిశ్రా తదితరులు హాజరయ్యారు.

# విద్యార్థి,యువత స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

-ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి
-ప్రజా సంక్షేమ వేదిక అద్యక్షులు మడికొండ రఘుపతి



**పరకాల,23మార్చి, (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

:నేటి తరం విద్యార్థి,యువత స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రజా సంక్షేమ వేదిక అద్యక్షులు మడికొండ రఘుపతి పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణంలో ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా సంక్షేమ వేదిక అద్యక్షులు మడికొండ రఘుపతి మాట్లాడుతూ దేశం కోసం విద్యార్థి దశలోనే పోరాటం చేసిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అన్నారు. సామాజిక సేవలు చేసిన మహాత్మా జ్యోతీ రావు పూలే,సావిత్రి బాయి పూలే,అంబెద్కర్,చాకలి అయిలమ్మ లాంటి వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచే పోయారని అన్నాను.గొప్ప మహానుభావుల స్ఫూర్తితో నేటి విద్యార్థి,యువత ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు పుచ్చ సమ్మయ్య,శనిగరపు శ్రీనివాస్,మేరుగు చంద్రమౌళి,చరణ్,అభిలాష్, శ్రీకాంత్,రాజవీరు,అశోక్,అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడికి ఎర్రబెల్లి పరామర్శ



**రాయపర్తి,23మార్చి,(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడిని మాజీ మంత్రి,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట్ల వెంకన్నకు ఆరెపల్లి ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ లో గుండె సంబంధిత వ్యాధితో స్టంట్ వేయగా ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాస్పిటల్ కి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.పరామర్శించిన వారిలో ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సరితా రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు,మాజీ వార్డ్ సభ్యులు నేరెళ్ల రాములు,తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద పట్నం కార్యక్రమంలో పాల్గొన్న మార్నేని దంపతులు

**ఐనవోలు,23మార్చి, (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

:ప్రముఖ శైవ క్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా చివరి ఆదివారం రోజున ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పెద్ద పట్నం, మల్లిఖార్జున స్వామి,బలిజ మెడాలమ్మ,గొల్ల కేతమ్మ వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మధుమతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మధుమతి దంపతులను కండువా కప్పి సన్మానించారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



**ఐనవోలు,23మార్చి, (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు.ఆదివారం ఐనవోలు మండల కేంద్రానికి చెందిన నలుగురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహకారంతో మంజూరు అయిన (1,40,000) ఒక లక్ష నలభై వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు మార్నేని రవీందర్ రావు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఈ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్,మండల,గ్రామ శాఖ నాయకులు సునీల్, సమ్మయ్య,కుమారస్వామి,సంపత్ రెడ్డి,రహీం పాషా,రమేష్,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.